## ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, పాల్వంచ, ఎల్లారెడ్డి, భిక్కనూరు మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

**9963891967**



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం, ఏప్రిల్ 15 2026 | పేజీలు: 10


“అరైవ్ అలైవ్” రహదారి భద్రత కార్యక్రమాన్ని ఒక

# ఉద్యమంగా స్వీకరించాలి

### – తెలంగాణ డీజీపీ బి. శివధర్ రెడ్డి పిలుపు




**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 14. (ప్రజాజ్యోతి)**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కళాభారతిలో రహదారి భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీజీపీ శివధర్ రెడ్డి ముఖ్య అతిధిగా, ఐజి చంద్ర శేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, ఏఎస్పి చైతన్య రెడ్డి, అడిషనల్ ఎస్పీ నరసింహ రెడ్డి, బాన్సువాడ డి.ఎస్.పి విఠల్, గ్రంధాలయ చైర్మన్ చంద్ర కాంత్, ఎన్ వి గిరి, మున్సిపల్ ఛైర్పర్సన్ ఉమారాణి, తదితరులు పాల్గొన్నారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యాచరణలో డిజిపి శివధర్ రెడ్డి ముఖ్యమైన అంశాల పై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా

నియోజకవర్గంలో మళ్లీ ఎమ్మెల్యేగా

# గెలిచేది నేనే..

### –ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు



నాగిరెడ్డిపేట్,ఏప్రిల్14(ప్రజాజ్యోతి): ఎల్లారెడ్డి నియోజకవర్గంలో మళ్లీ ఎమ్మెల్యేగా గెలిచేది నేనే అని,వందల కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని ప్రజల ఆశీర్వాదంతో రెండోసారిగా కూడా ఎమ్మెల్యే నేనే ఉంటానని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని బస్టాండ్ మరమ్మతు పనులు పూర్తి కావడంతో స్థానిక నాయకులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు ఇబ్బంది కలగకుండా బస్సు సర్వీసులను

# పేదవాడి ఫ్రిడ్జ్ మట్టి కుండ



**రామారెడ్డి ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)**

రోజు రోజుకు ముదురుతున్న భానుది ఎండ తీవ్రతకు తట్టుకోలేక ప్రజలు వెలవెలబోతున్నారు. ఈ యొక్క వేసవి దాహార్తిని తీర్చుకోవడానికి కాస్త చల్లటి నీరు తాగి దాహార్తిని తీర్చుకుందాం అంటే ఫ్రిడ్జ వాటర్ ఆరోగ్యానికి అంత మంచిది కాదని ఆరోగ్య నిపుణులు చెప్తున్నారు.

పేదవాడి ఫ్రిడ్జ్ కుండా..!

నీరు తాగడం వలన ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలో

ఫ్రిజ్ వాడటం వల్ల పర్యావరణానికి హానికరం ఎందుకంటే దీని నుంచి వెలువడే వాయువులు వాతావరణంలో



## "అరైవ్ అలైవ్" రహదారి భద్రత కార్యక్రమాన్ని

# ఉద్యమంగా స్వీకరించాలి





పాటించాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. బైక్‌పై ప్రయాణించే సమయంలో ఇద్దరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అంతేకాకుండా 4–5 సంవత్సరాల చిన్నారులకు కూడా హెల్మెట్ పెట్టడం చాలా ముఖ్యం అని సూచించారు.

వాహనం నడిపేటప్పుడు డ్రైవర్ మాత్రమే కాకుండా పక్కన కూర్చున్న వారు కూడా సీట్ బెల్ట్ ధరించాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. ఇది ప్రమాదాల సమయంలో ప్రాణాలను రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.

డిఫెన్స్ డ్రైవింగ్ గురించి అవగాహన కల్పిస్తూ, ముందుచూపుతో, జాగ్రత్తగా వాహనం నడపడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు.

"అరైవ్ అలైవ్" అనే సందేశాన్ని ఉద్దేశిస్తూ, ఇంటి నుండి బయటకు వెళ్లిన ప్రతి ఒక్కరూ సురక్షితంగా తిరిగి రావాలని ఆయన ఆకాంక్షించారు.

రోడ్డు ప్రమాదాలు తీవ్రమైన సమస్యగా మారుతున్న ఈ నేపథ్యంలో, అందరి సహకారంతో అవగాహన పెంచి అనేక ప్రాణాలను కాపాడగలమని డిజిపి తెలిపారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతా నిబంధనలను పాటిస్తే ఇంటి నుండి బయటకు వెళ్లిన వారు సేఫ్ గా ఇల్లు చేరుకుంటారని, ఈ సందర్భంగా ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు.

"ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం -- సమాజంలో ప్రమాదాలను అరికడదాం" అనే సందేశంతో ముందుకెళ్ళాల్సిన అవసరం ఉందని తెలిపారు.

అంతకు ముందు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరుగుతున్న ప్రమాదాలు, జీవితాలు ఛిద్రమవుతున్న తీరును నాటిక రూపంలో, రాంగ్ రూట్ డ్రైవింగ్, ట్రాఫిక్ సిగ్నల్స్ ఉల్లంఘన వంటి కారణాల వల్ల జరుగుతున్న ప్రమాదాల పై ప్రత్యేక నాటక రూపం లో ప్రదర్శించిన తీరు చూపారులను ఆకట్టుకున్నాయి.

జిల్లాలో చోటుచేసుకున్న యథార్థ సంఘటనల ఆధారంగా రూపొందించిన స్క్రిప్ట్‌లు, నాటక ప్రదర్శనలు కార్యక్రమానికి హైలైట్‌గా నిలిచాయి.

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ఏప్రిల్ 13 నుండి ఏప్రిల్ 18 వరకు నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టామని చెప్పారు.

సెల్ ఫోన్ అనేది అవసరమైన సందర్భాల్లో మాత్రమే ఉపయోగించాల్సినదని, వాహనం నడిపేటప్పుడు దాన్ని ఉపయోగించడం ప్రమాదాలకు దారితీస్తుందని సూచించారు.

ఈ కార్యక్రమాల్లో భాగంగా సుమారు 300 మందికి హెల్మెట్లు పంపిణీ చేయడం జరిగింది. అలాగే ట్రక్కులు, లారీలు నడిపే డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించి, 161 మందికి ఉచితంగా కళ్లజోడ్లు అందజేయడం జరిగిందని, జిల్లాలో ప్రమాదాలకు కారణమవుతున్న బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి, అవసరమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ చర్యల ఫలితంగా 2025 సంవత్సరంలో రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పట్టినట్లు వెల్లడించారు.

జిల్లా కలెక్టర్ అందిస్తున్న నిధుల ద్వారా ఈ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని ఎస్పీ తెలిపారు.

జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాల పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.

ఈ సందర్భంగా వంకాయల రవి 50 మందిని రక్షించిన సందర్భంగా డీజీపీ చేతుల మీదుగా సన్మానించారు.

ఈ కార్యక్రమం లో పోలీస్, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి ఫ్రిడ్జ్ మట్టి కుండ

కలిసి పోతాయి. అంతేకాదు ఇది ఎక్కువ విద్యుత్తును వినియోగిస్తుంది. ప్లాస్టిక్ కంటైనర్లను ఉపయోగించడం ద్వారా వ్యర్థాలను ప్రోత్సహిస్తుంది. అయితే మట్టి కుండలోని నీరు త్రాగడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఎందుకంటే ఇది సహజంగా చల్లగా, శుభ్రంగా, ఖనిజాలతో సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. వేసవిలో శరీరాన్ని చల్లబరుస్తుంది. మట్టి కుండలో నీళ్లు తాగడం వల్ల కలిగే ఇతర

ప్రయోజనాలు ఏమిటో తెలుసా...!

రిఫ్రిజిరేటెడ్ నీరు త్రాగడానికి చల్లగా , సరదాగా అనిపించవచ్చు కానీ ఆ నీరు తాగడం ఆరోగ్యానికి హానికరం. చాలా చల్లటి నీరు జీర్ణక్రియ ప్రక్రియను నెమ్మదిస్తుంది. ఇది మలబద్ధకం, అజీర్ణం, కడుపు నొప్పి వంటి సమస్యలను కలిగిస్తుంది. అలాగే రిఫ్రిజిరేటర్‌లో ఉంచిన నీటిని తరచుగా ప్లాస్టిక్ సీసాలు లేదా కంటైనర్లలో నిల్వ చేస్తారు. ఇవి దీర్ఘకాలిక ఉపయోగం తర్వాత నీటిలోకి హానికరమైన రసాయనాలను విడుదల చేస్తాయి. అదే సమయంలో మట్టి కుండలోని నీరు త్రాగడం అనేది పాత అలవాటు మాత్రమే కాదు ఆరోగ్యానికి., పర్యావరణానికి కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. దీని చల్లదనం, మట్టి సువాసన హృదయాన్ని ప్రశాంతపరుస్తుంది. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. మట్టికుండలోని ఇప్పటికీ సైన్స్ దృక్కోణంలో చాలా ప్రభావవంతంగా పరిగణించబడుతుంది. ఈ రోజు మట్టి కుండలోని నీరు తాగడం వలన అనేక లాభాలు ఉన్నాయి.

మట్టి కుండ నీటి లక్షణాలు..!

నేలలో ఉండే కాల్షియం, మెగ్నీషియం వంటి ముఖ్యమైన ఖనిజాలు నీటిలో కరిగి, నీటిని మరింత ఆరోగ్యకరంగా మారుస్తాయి. ఈ నీరు జీర్ణక్రియను సరిగ్గా నిర్వహించడంలో సహాయపడుతుంది. శరీరంలోని పి హెచ్ సమతుల్యతను కాపాడుతుంది. కుండలోని బంక మట్టి నీటిని సహజంగా ఫిల్టర్ చేస్తుంది. నీటిని శుభ్రంగా , బ్యాక్టీరియా లేకుండా ఉంచుతుంది. దీనితో పాటు వేసవిలో గొంతు నొప్పి, అలసట వంటి సమస్యల నుంచి కూడా ఇది ఉపశమనాన్ని అందిస్తుంది.

సహజంగా చల్లగా..!

రుచికరంగామట్టి కుండలోని నీరు విద్యుత్ లేదా ఫ్రిజ్ లేకుండా స్వయం చాలకంగా చల్లగా ఉంటుంది. ఇది వేసవిలో గొప్ప ఉపశమనం ఇస్తుంది. దీని ప్రత్యేకత ఏమిటంటే నీరు చాలా చల్లగా లేదా చాలా వేడిగా ఉండదు. అంతేకాదు మట్టి వాసన, తేలికపాటి రుచి నీరు తాగుతున్న సమయంలో భిన్నంగా ఆనందాన్ని కలుగజేస్తాయి. ఇది ఏ ప్లాస్టిక్ లేదా స్టీల్ బాటిల్‌లో కనిపించదు.

పర్యావరణానికి కూడా మంచిది..!

మట్టి పాత్ర పూర్తిగా సహజమైనది. ఇది ఉపయోగించిన తర్వాత ఎటువంటి హాని కలిగించకుండా మట్టిలో కలిసిపోతుంది. దీన్ని తయారు చేయడానికి ఎక్కువ శక్తి అవసరం లేదు. ఇది విద్యుత్తును కూడా ఆదా చేస్తుంది. అంతేకాదు ఇది చౌకైనది, మన్నికైనది, పర్యావరణ అనుకూలమైనది, మీరు గ్రామంలో ఉన్నా లేదా నగరంలో ఉన్నా.. మట్టి కుండలు కనిపిస్తూనే ఉన్నాయి.

ఆరోగ్యం పర్యావరణం కు..!

రిఫ్రిజిరేటెడ్ నీరు సౌకర్యాన్ని అందించవచ్చు, కానీ అది ఆరోగ్యానికి ,పర్యావరణానికి హాని కలిగిస్తుంది. అదే సమయంలో మట్టి కుండలో ఉంచిన నీరు త్రాగటం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఇది పర్యావరణాన్ని కాపాడటానికి కూడా సహాయపడుతుంది. దీని చల్లదనం ,సహజ ఖనిజాలు మీ శరీరాన్ని తాజాగా ఉంచుతాయి. మీ దినచర్యలో సులభమైన , సహజమైన మార్గాన్ని జోడించాలనుకుంటే మట్టి కుండ నుండి నీరు త్రాగడం ప్రారంభించండి. ఈ చిన్న అడుగు మీ ఆరోగ్యానికి, ప్రకృతికి పెద్ద ప్రయోజనాలను ఇస్తుంది

### నియోజకవర్గంలో మళ్లీ ఎమ్మెల్యేగా

# గెలిచేది నేనే..



అందుబాటులోకి తీసుకొస్తామని,రూ. 21.50 లక్షలతో గోపాల్ పెట్ బస్టాండ్ మరమ్మతులు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేర్చడం నా బాధ్యత అని రాజకీయ లబ్దికోసం ఎప్పుడు పాటుపడలేదని,ప్రజా సేవే నా లక్ష్యం అని,నియోజకవర్గం లో ఎన్నో అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు.గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల,ఎల్లారెడ్డి నియోజకవర్గం అభివృద్ధి నోచుకోలేదని దాంతో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కుంటుపడిందని, ప్రస్తుతం ప్రతి సమస్యకు పరిష్కారం అందించడం ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.రాష్ట్ర రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో త్వరలో మండలానికి విద్యార్థులు గ్రామ ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఆర్టీసీ బస్టాండ్ అభ్యున్నతికి కృషి చేస్తానమన్నారు.అలాగే మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న దుకాణ సముదాయాలకు భూమి పూజ చేసి శంఖుస్థాపన చేసారు.దుకాణ సముదాయాల వల్ల ఆర్థిక కార్యకలాపాలు వేగవంతం అవుతాయని తెలిపారు.అనంతరం మండలంలోని లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణి చేసారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ డిపో మేనేజర్ రవి కుమార్,తహశీల్దార్ రాజేశ్వర్,ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్.ఎంపీఓ ప్రభాకర్ చారీ, గోపాల్ పెట్ గ్రామా సర్పంచ్ వంశీకృష్ణ గౌడ్,ఉప సర్పంచ్ గులాం హుస్సేన్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి దివిటీ కిష్టయ్య,సీనియర్ నాయకులు విఠల్ రెడ్డి,రామచంద్ర రెడ్డి, ఇమాం, లక్ష్మణ్ ఠాగూర్,శ్రీరాం గౌడ్,వివిధ గ్రామాల సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,నాయకులు ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### నీలా గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి



**రెంజల్, ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండలంలోని నీల గ్రామంలో డా. బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని గ్రామంలోని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు వినోద్,సర్పంచ్ యోగేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాత్రుత్వం అనే మహత్తర విలువలను రాజ్యాంగం ద్వారా అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ యోగేష్, ఉప సర్పంచ్ గైని సుభద్ర,తహసీల్దార్ శ్రావణ్ కుమార్, ఎస్ ఐ చంద్రమోహన్,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి భాధ్యత...



**ప్రజా జ్యోతి.బోధన్ ఏప్రిల్ 14..** డా. బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా 99 రోజుల ప్రజా పాలనలో భాగశీగా మంగళవారం పట్టణ పోలీసులు అర్రైవ్ అలైవ్ ప్రోగ్రాం చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పాల్గొని ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో, మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇలియాస్, మున్సిపల్ కమీషనర్ జాదవ్ కృష్ణ, తహసీల్దార్ విఠల్, ఏఎంవీఐ శ్రీనివాస్, విద్యుత్ ఏఈ కృష్ణ, కౌన్సిలర్లు, పోలీసు సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# గాంధారి మండలంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**గాంధారి, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంతో పాటు మతు సంగం గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించరు . స్థానిక సర్పంచ్ మాదోజీ వందన--బల్వంత్ రావు ఆధ్వర్యంలో గ్రామ ప్రజలతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.మండలంలోని పలు గ్రామాల్లో రాజ్యాంగ నిర్మాత, భారత రత్న అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఉదయం నుంచే అంబేద్కర్ విగ్రహాలను పూలతో అలంకరించి, ఘనంగా నివాళులర్పించారు. జై భీమ్ నినాదాలతో గ్రామ వీధులు మారుమోగాయి.ఈ సందర్భంగా నిర్వహించిన సభల్లో వక్తలు మాట్లాడుతూ, సామాజిక న్యాయం, సమానత్వం కోసం అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. ఆయన రచించిన రాజ్యాంగం ద్వారానే అణగారిన వర్గాలకు హక్కులు లభిస్తున్నాయని గుర్తు చేశారు. బాబాసాహెబ్ చూపిన మార్గంలో నడవడం ద్వారానే నిజమైన నివాళి అర్పించినట్టవుతుందని పేర్కొన్నారు.ఈ



కార్యక్రమాల్లో మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## గాంధారిలో ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**గాంధారి, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి)**

భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ భీంరావు రాంజీ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు గాంధారి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. హరిజన సంఘం, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యాయ కన్వీనర్ బండిరాజు మాట్లాడుతూ, అంబేద్కర్ భారత సమాజంలో నెలకొన్న కుల వివక్ష, సామాజిక అసమానతలు, ఆర్థిక వెనుకబడితనం నిర్మూలన కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడని కొనియాడారు. మహిళల హక్కుల పరిరక్షణలో ఆయన చూపిన దూరదృష్టి విశేషమని, మహిళలకు ఆస్తి హక్కు కల్పించేందుకు హిందూ కోడ్ బిల్లు తీసుకువచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.అంబేద్కర్ దృష్టిలో నిజమైన స్వేచ్ఛ రాజకీయ స్వాతంత్ర్యం మాత్రమే కాకుండా సామాజిక, ఆర్థిక స్వేచ్ఛ కూడా అని పేర్కొన్నారు. యువతకు "చదువు, సంఘటితమవు, పోరాడు" అనే నినాదం ద్వారా మార్గనిర్దేశం చేసిన నాయకుడు అని తెలిపారు. భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్‌గా వ్యవహరించి పౌరుల ప్రాథమిక హక్కులు, సమానత్వానికి పునాది వేసిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు.ప్రస్తుతం ప్రజలు అనుభవిస్తున్న



సార్వత్రిక ఓటుహక్కు అంబేద్కర్ అందించిన గొప్ప సాధనమని పేర్కొన్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం 1990లో మరణానంతరం భారతరత్న పురస్కారంతో సత్కరించిన విషయాన్ని ప్రస్తావించారు. మతం కన్నా నైతికత, రాజకీయాల కన్నా రాజ్యాంగం ఉన్నతమని నమ్మిన అంబేద్కర్ ఆలోచనలను ఆచరణలో పెట్టడం ద్వారానే నిజమైన నివాళి అర్పించినట్టవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ మండల అధ్యక్షుడు నేరెళ్ల సంతోష్, ఉపాధ్యక్షుడు చీమలవార్ శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీలు సామల రాజు, వంజరి రాకేష్, యూత్ అధ్యక్షుడు సిందే నితిన్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షుడు తాటిపాముల శివకుమార్, సెక్రటరీ ఆరెకటిక మోతిలాల్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఆకుల రాకేష్ తదితర నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## మతోన్మాదంపై పోరాడిన యోధుడు ఘనంగా జార్జిరెడ్డి వర్ధంతి వేడుకలు

**గాంధారి, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి)**

విప్లవ విద్యార్థి ఉద్యమానికి ప్రతీకగా నిలిచిన జార్జిరెడ్డి 54వ వర్ధంతి వేడుకలు గాంధారి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి యస్ యు ఆధ్వర్యంలో స్థానిక గిరిజన బాలుర వసతి గృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు, వసతి గృహ విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జార్జిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పి.డి.ఎస్.యూ జిల్లా అధ్యక్షుడు సతీష్ మాట్లాడుతూ, జార్జిరెడ్డి ఆశయాలు నేటికీ ప్రాసంగికమేనని పేర్కొన్నారు.1972 ఏప్రిల్ 14న ఉస్మానియా విశ్వవిద్యాలయం వేదికగా మతోన్మాద శక్తుల చేతిలో జార్జిరెడ్డి హత్యకు గురైన విషయాన్ని ఆయన స్మరించుకున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన పేద విద్యార్థులపై జరిగే అన్యాయాలను అడ్డుకునేందుకు జార్జిరెడ్డి నిరంతరం పోరాడారని తెలిపారు. మహిళలపై ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా, దోపిడీ రహిత సమసమాజ నిర్మాణం కోసం ఆయన చేసిన కృషి స్ఫూర్తిదాయకమని అన్నారు.నేటి యువత జార్జిరెడ్డి పోరాట స్ఫూర్తిని




ఆదర్శంగా తీసుకుని సమాజంలో ఉన్న అన్యాయాలపై పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ జిల్లా ఉపాధ్యక్షుడు మోజీ రామ్, విద్యార్థి నాయకులు రమేష్, రాజు, నవీన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధారిలో ఘనంగా అగ్నిమాపక వారోత్సవాలు

### అప్రమత్తతతోనే ప్రమాదాల నివారణ-వినోద్ కుమార్

**గాంధారి, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. స్థానిక అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కేంద్ర ఇన్‌ఛార్జ్ అధికారి వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై, ప్రజల్లో అవగాహన పెంపొందించే కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో అగ్ని ప్రమాదాల ముప్పు అధికంగా ఉంటుందని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా భారీ ఆస్తి, ప్రాణ నష్టాలకు దారితీసే అవకాశం ఉందని హెచ్చరించారు.ప్రత్యేకంగా ఆసుపత్రులు, షాపింగ్ మాళ్లు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల యాజమాన్యాలు అగ్నిమాపక నిబంధనలను కచ్చితంగా పాటించాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఫైర్ సేఫ్టీ పరికరాల వినియోగంపై అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరమని, అత్యవసర పరిస్థితుల్లో వాటి సరైన వినియోగం ప్రాణాలను రక్షించగలదని వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మమ్మాయి సంజీవ్ యాదవ్, అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## షబ్బీర్ అలీని మర్యాదపూర్వకంగా కలిసిన వేం నరేందర్ రెడ్డి



**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 14. (ప్రజాజ్యోతి)**

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ నివాసంలో రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి కి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు




**బీబీపేట్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 14**

బీబీపేట మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఉప్పల సాత్విక సాయి మాట్లాడుతూ అంబేద్కర్ కీర్తి అజరామరం, స్ఫూర్తి చిరస్మరణీయం అని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని, ఆయన రచించిన రాజ్యాంగం వల్ల ప్రతి భారతీయుడు తన హక్కులను పొందగలుగుతున్నారని తెలియచేశారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనమని ఆయన ఆశయాలను నెరవేర్చాలని ఈ సందర్భంగా తెలియచేశారు. అనంతరం ఎస్ ఐ కొండా విజయ్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలను పాటించడం, రోడ్డు మీద వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్, మరియు సీట్ బెల్ట్ ధరించి ప్రయాణించాలని, ప్రమాదాలను నివారించాలని యువకులకు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప్పల సాత్విక సాయి, ఉప సర్పంచ్ చందుపట్ల ప్రశాంత్, ఎస్ ఐ కొండా విజయ్ కుమార్, వివిధ శాఖల అధికారులు, వివిధ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, పుర ప్రముఖులు, మండల వివిధ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు 19న పరీక్ష.

### -అదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రాంప్రసాద్



**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్14(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు ఈనెల 19న పరీక్షను నిర్వహిస్తునున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రాంప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6వ తరగతిలో ప్రవేశాలకు ఉదయం 10 నుంచి 12 వరకు,7 నుంచి 10 తరగతి వరకు ప్రవేశాలకు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 వరకు ఉంటుందని తెలిపారు. హాల్ టికెట్లను వశ్రీఖఅస్త్రుఖఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.అఅ లో డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు పరీక్ష ప్యాడ్, హాల్ టికెట్, పెన్సిల్, పెన్, వాటర్ బాటిల్ మినహా ఏవీ పరీక్షా కేంద్రాలకు తీసుకురావద్దన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు





**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్14(ప్రజాజ్యోతి):**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతిని పురస్కరించుకొని నాగిరెడ్డిపేట మండలంలోని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పోచారం గ్రామం నుంచి గోపాల్ పెట్ వరకు పాదయాత్రను నిర్వహించారు.ఈ పాదయాత్రలో ముఖ్య అతిథిగా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పాల్గొన్నారు.అనంతరం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన అతి కొద్దిమందిలో అంబేద్కర్ ఒకరని,ప్రపంచ మేధావి అంబేద్కర్ అని,ఈ సమాజానికి ఆయన చేసిన సేవలను కొనియాడుతూ వారి ఆశయాల కోసం ప్రతి ఒక్కరు పనిచేయాలన్నారు.రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మన దేశానికి ఎనలేని సేవలు అందించి బడుగు బలహీన వర్గాల పేద వర్గాల అందరికీ కూడా సమ న్యాయం కల్పించారన్నారు.అలాగే మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో అధికారులు,సర్పంచులు,నాయకులు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపేట అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మిద్దె బాబురావు,సభ్యులు బాబురావు,ప్రభాకర్,సుధాకర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి దివిటీ కిష్టయ్య, సీనియర్ నాయకులు విఠల్ రెడ్డి,రామచంద్ర రెడ్డి,ఇమాం,లక్ష్మణ్ ఠాగూర్,వివిధ గ్రామాల సర్పంచులు వంశీకృష్ణ గౌడ్,మన్నే వెంకట్,యాదాగౌడ్,వెంకాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అస్తిత్వ పోరాటంలో లబనా సమాజ్... అపురూప సంప్రదాయం, అందని రిజర్వేషన్ ఫలం

### లబనా సమాజ్ అధ్యక్షులు తాన్ సింగ్ నాయక్ ఆవేదన



**గాంధారి, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి)**

మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రపంచం ఆధునికత వైపు దూసుకెళు_న్నప్పటికీ, గాంధారి మండలంలోని పలు తాండాల్లో నివసించే లబనా సమాజ్ ప్రజలు తమ పూర్వీకుల సంప్రదాయాలను కాపాడుకుంటూ ప్రత్యేక గుర్తింపును కొనసాగిస్తున్నారు. అయితే ఈ సాంస్కృతిక వారసత్వం వెనుక సామాజిక, ఆర్థిక వెనుకబాటుతనం వారి జీవనాన్ని ప్రభావితం చేస్తున్నదని స్థానికులు పేర్కొంటున్నారు.లబనా సమాజ్ పురుషులు నేటికీ మార్కెట్‌లో లభించే వస్తువులను వినియోగించకుండా, స్వయంగా తయారు చేసుకున్న మొలతాడులను ధరిస్తూ తమ సంప్రదాయాన్ని నిలబెట్టుకుంటున్నారు. శుభకార్యాలు, వివాహ వేడుకల్లో ధరించే 'పెటీలు' వంటి ప్రత్యేక వస్త్రాలు వారి సంస్కృతికి ప్రతీకగా నిలుస్తున్నాయి. వివాహానికి ముందు నిర్వహించే 'వడక లగ్నం'లో 'జంద్రం' ధరింపజేయడం కీలక ఆచారంగా కొనసాగుతోంది.రాష్ట్రవ్యాప్తంగా



లబనా సమాజ్ ప్రజలు ఉన్నప్పటికీ, కామారెడ్డి జిల్లాలోని గాంధారి మండలం, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల్లో వీరి జనాభా అధికంగా ఉంది. ఎక్కువ మంది వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు.ప్రస్తుతం బీసీ–డి వర్గంలో ఉన్న తమను, ఒకప్పుడు ఎస్టీ జాబితాలో చేర్చినప్పటికీ అన్యాయంగా బీసీ–డికి మార్చారని లబనా సమాజ్ వర్గం ఆరోపిస్తోంది.మమ్మల్ని తిరిగి ఎస్టీ జాబితాలో చేర్చాలని దశాబ్దాలుగా డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు."ఎన్నికల సమయంలో నాయకులు హామీలు ఇస్తారు కానీ, గెలిచిన తర్వాత మా సమస్యలను పట్టించుకునే పరిస్థితి లేదు. రిజర్వేషన్ లేక మా పిల్లలు విద్య, ఉద్యోగాల్లో వెనుకబడుతున్నారు," అని లబనా సమాజ్ అధ్యక్షులు తాన్ సింగ్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు.రాజకీయ నాయకులు హామీలకే పరిమితం కావడంతో లబనా వర్గం అభివృద్ధి సాధించలేకపోతున్నదని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలించి తమను ఎస్టీ జాబితాలో చేర్చాలని వారు కోరుతున్నారు.

## అంబేద్కర్ ఆశయాలే బడుగు వర్గాల అభ్యున్నతికి మార్గదర్శకం

### డాక్టర్ సిద్ధిరాములు

**రాజంపేట ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)**

భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా రాజంపేట మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సిద్ధిరాములు మాట్లాడుతూ, అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహానుభావుడని గుర్తు చేశారు. ఆయన రచించిన రాజ్యాంగం వల్లే ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల ప్రజలు నేడు సమాజంలో తలెత్తుకుని విద్యావంతులుగా ఎదుగుతున్నారని తెలిపారు. సమానత్వం, విద్య, స్వాభిమానానికి అంబేద్కర్ ఇచ్చిన ప్రాధాన్యత సమాజ మార్పుకు దోహదపడిందని కొనియాడారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ, విద్యను ఆయుధంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారానే నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు రవికుమార్, గ్రామ అధ్యక్షుడు ధర్మపురి, గజ్జి రాజా నరసయ్య, దుబ్బల గంగారం, రంగెళ్ళ రమేష్, దొమ్మాట సుదర్శన్, దొబ్బల భీమయ్య తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొన్న డిజిపి



**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 14. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలలో తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి డిజిపి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వారితో పాటు ఐ జి పి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొని బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ గౌరవ వందనం సమర్పించారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి



**రామారెడ్డి ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండలం ఇసనపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచ్ దోకి లచ్చయ్య 135వ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలవేసి శుభాకాంక్షలు తెలిపారు.భారత రాజ్యాంగ నిర్మాత, సమానత్వం మరియు సామాజిక న్యాయం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానీయుడు విద్య పొందండి, సంఘటితంగా ఉండండి, పోరాడండి అనే సందేశం ప్రతి ఒక్కరి జీవితానికి మార్గదర్శకం. చదువు ద్వారా మన జీవితాన్ని మెరుగుపరుచుకుని, ఐక్యతతో ముందుకు సాగుతూ, సమాజంలో సమానత్వం మరియు సోదరభావాన్ని పెంపొందిద్దాం అని సంబంధం మరియు సామాజిక న్యాయం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానీయుడు ఈ సందర్భంగా ఘనంగా జయంతి వేడుకలను నిర్మించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దోకి లచ్చయ్య, గ్రామ సెక్రెటరీ సత్యవతి, వార్డు మెంబర్ లు, గ్రామం పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## గ్రామ సమస్యలపై వినతి పత్రం

### – గ్రామ సర్పంచ్ కిషన్ యాదవ్

**రామారెడ్డిఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి)**

గొల్లపల్లి గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ సీనియర్ నాయకులు కలిసి గ్రామంలో ఉన్నటువంటి సమస్యల గురించి మరియు ఇందిరమ్మ ఇండ్ల గురించి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకి సర్పంచ్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ వినతి పత్రాన్ని ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ఇందిరమ్మ ఇండ్ల గురించి కూడా కలెక్టర్ కి లెటర్ ఇవ్వడం జరిగింది. గొల్లపల్లి గ్రామం తరపున మరియు కాంగ్రెస్ పార్టీ తరుపున అలాగే పాలకవర్గం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది.



# రాజ్యాంగంతోనే సామాజిక న్యాయం సాధ్యం



అంబేద్కర్ ఆశయాలతో ముందుకు సాగాలి: సర్పంచ్ శ్రీకాంత్



**రాజంపేట ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)**
భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను రాజంపేట మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రామ సర్పంచ్ దుబ్బని శ్రీకాంత్ మాట్లాడుతూ, అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం వల్లే ప్రతి పౌరుడికి హక్కులు, స్వేచ్ఛలు లభించాయని తెలిపారు. రిజర్వేషన్ వ్యవస్థ ద్వారా బడుగు బలహీన వర్గాలకు అవకాశాలు కల్పించబడినట్లు పేర్కొన్నారు. "అంబేద్కర్ గారి పుణ్యంతోనే నేను ఈ రోజు సర్పంచ్‌గా మీ ముందుకు వచ్చాను" అని ఆయన అన్నారు. యువత విద్యావంతులై ఉద్యోగాలు సాధిస్తున్నారంటే అది అంబేద్కర్ ఆశయాల ఫలితమేనని తెలిపారు. పిల్లలను కూలి పనులకు పంపకుండా చదువుల వైపు దారితీసి ఉన్నత స్థానాలకు చేర్చాలని పిలుపునిచ్చారు. సమాజంలో అంతరానితనాన్ని నిర్మూలించి అందరినీ కలుపుకొని ముందుకు సాగాలని సూచించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించగా, సాయంత్రం అంబేద్కర్ విగ్రహంతో వీధి వీధిలో ర్యాలీ నిర్వహించారు. దప్పు, కోలాటాలతో వేడుకలు ఉత్సాహంగా కొనసాగి కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో మండల వివిధ శాఖ అధికారులు వివిధ పార్టీ నాయకులు ఉపసర్పంచ్ మీరు ఇమ్రాన్ అలీ. వార్డ్ సభ్యులు దగ్గరి నరేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరన్న, సొసైటీ మాజీ డైరెక్టర్లు రమేష్, సుధాకర్ రెడ్డి, సాయిబాబాపటేల్, మాజీ ఉపసర్పంచ్ ఆముద నాగరాజ్, సురేష్, వివిధ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు. మండల సమైక్య అధ్యక్షురాలు సుతారి లక్ష్మి, రాజంపేట అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు రవికుమార్, గ్రామ అధ్యక్షులు ధర్మపురి, గజ్జి రాజా నరసయ్య, దుబ్బల గంగారం, రంగెళ్ళ రమేష్, దొమ్మాట సుదర్శన్, దొబ్బల భీమయ్య, శ్రావణ్, బాలు, దుర్గయ్య, గ్రామ పెద్దలు, యువజన సంఘం సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మర్కల్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**సదాశివనగర్, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి)**
భారత రాజ్యాంగ నిర్మాత డా??బి.ఆర్ అంబేద్కర్ గారి 135 వ జయంతి సందర్భంగా మర్కల్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన సర్పంచ్ ప్రియాంక-సుభాష్ రెడ్డి.
ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా,సామాజిక సంస్కర్తగా మరియు మహిళలు,కార్మికుల హక్కుల కోసం పోరాడిన యోధుడు అని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని,విద్య మరియు సంఘటిత శక్తి ద్వారానే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలని వారు పిలుపునిచ్చారు. నవభారత నిర్మత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రాథమిక వ్యవసాయ సొసైటీ డైరెక్టర్ నందివాడ సాయి రెడ్డి. మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగం ఆమోదం ద్వారా దేశ ప్రజలకు రాజకీయ పరిపాలన పరంగా అనేక హక్కులు కల్పించబడ్డాయని భారత రాజ్యాంగం నిర్మాణాలు అంబేద్కర్ పాత్ర మరవలేనిది ఉన్నారు అంబేద్కర్ సేవలు ప్రపంచానికి ఆదర్శనీయమని కొనియాడారు. భారత రాజ్యాంగంలో ఆడ మగ అని తేడా లేకుండా ఆడవారికి కూడా ఓటు హక్కు కల్పించే విధంగా రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ పాత్ర మరువలేనిది మహిళలకు ఓటు హక్కు కల్పించడం వల్ల మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకుంటూ వార్డు మెంబర్ తో మొదలుకొని సర్పంచ్ ఎంపిటిసి జెడ్పిటిసి రాజ్యసభ లోకసభ వరకు హక్కులను వినియోగించుకుంటున్నారని అన్నారు. మహిళలు కార్మికుల హక్కుల కోసం పోరాడిన యోధుడు అని కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. నవభారత నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మదిన పురస్కరించుకొని ఆక్స్ఫర్డ్ స్కూల్ విద్యా సంస్థల చైర్మన్ జగన్ రెడ్డి. ఆధ్వర్యంలో అంబేద్కర్ ఉత్సవాల్లో పాల్గొని పుష్పగుచ్చం సమర్పించి అంబేద్కర్ అందరివారు అంటూ జేజేలు పలికారు. ఈ సందర్భంగామహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం లో భాగంగా మర్కల్ గ్రామంలో విధులు



నిర్వహిస్తున్న కనుకంటి రాములు. కామారెడ్డి జిల్లా లో ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్ గా ఎన్నికైనందుకు ఆయనను అంబేద్కర్ సంఘ సభ్యులు, పాలకవర్గం సభ్యులు ఘనంగా సన్మానించారు.
తదనంతరం జయంతి సందర్భంగా ఉత్సవాల్లో పాల్గొన్న ఆక్స్ఫర్డ్ విద్యార్థిని విద్యార్థులకు అంబేద్కర్ సంఘ సభ్యులు స్వీటు,అరటిపండు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుర్రపు లింగం. పాలకవర్గ సభ్యులు గ్రామ కార్యదర్శి మూడు సంఘాల అధ్యక్ష కార్యదర్శులు మూడు సంఘాల సభ్యులు. అంబేద్కర్ జయంతిఉత్సవ కమిటీ సభ్యులు యూత్ సభ్యులు అంగన్వాడి సిబ్బంది ఆశాలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా వికలాంగ బాలికకు వీల్‌చైర్ పంపిణీ

**రాజంపేట ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)**
భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా రాజంపేట మండలంలో హృదయాన్ని హత్తుకునే సేవా కార్యక్రమం నిర్వహించారు. మండల సమైక్య ఆధ్వర్యంలో అనారోగ్యంతో బాధపడుతూ ఇంటికే పరిమితమైన యూసఫ్‌కు వీల్‌చైర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఏపీఎం రాజారెడ్డి మాట్లాడుతూ, అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం సమాజ బాధ్యత అని తెలిపారు. సర్పంచ్ శ్రీకాంత్ మాట్లాడుతూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు పేదల జీవితాల్లో మార్పు తీసుకువస్తాయని పేర్కొన్నారు. మండల సమైక్య అధ్యక్షురాలు సుతారి లక్ష్మి మాట్లాడుతూ, బలహీన వర్గాలకు తోడ్పాటు అందించడం తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఇమ్రాన్ అలీ, సాయిబాబా, వివో సభ్యులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



## ఉన్న మీసేవలకే ఉపాధి లేదు.. కొత్త మీసేవ అవసరమా?

**నిజాంసాగర్ ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)**



మహ్మద్ నగర్ పరిధిలో ఇప్పటికే ఉన్న మీసేవ కేంద్రాలకు సరిపడ ఉపాధి లేక నిర్వాహకులు ఇబ్బందులు పడుతుండగా, మరో కొత్త మీసేవ కేంద్రం ఏర్పాటు చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవడంపై ఆవేదన వ్యక్తమవుతోంది. ఉమ్మడి గ్రామ పంచాయతీలో రెండు మీసేవలు ఏర్పాటు చేసి నిబంధనలను అతిక్రమించారని, ఇప్పుడు మళ్లీ అదే విధానాన్ని కొనసాగించడం ఏమిటో అర్థం కావడం లేదని నిర్వాహకులు అంటున్నారు. ఉపాధి కల్పించాల్సిన మీసేవలకు అవకాశాలు తగ్గుతున్న సమయంలో కొత్త కేంద్రానికి నోటిఫికేషన్ జారీ చేయడం నిబంధనలకు విరుద్ధమని వారు అభిప్రాయపడ్డారు. తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవని, పరస్పరం సహకారంతో పనిచేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే ఉన్న మీసేవలను క్రమబద్ధీకరించి ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులు అధికారులను కోరుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ సర్పంచ్...



**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్14(ప్రజాజ్యోతి):**
నాగిరెడ్డిపేట్ మండలంలోని చిన్న ఆత్మకూర్ గ్రామానికి చెందిన సర్పంచ్ మిద్దింటి అనిత,ఐదుగురు వార్డు సభ్యులతో గ్రామానికి చెందిన పలువురు నాయకులు మంగళవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీనివీడి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు వారికీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్బంగా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరామని సర్పంచ్ తెలిపారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి దివిటీ కిష్టయ్య, సీనియర్ నాయకులు విఠల్ రెడ్డి,రామచంద్ర రెడ్డి,ఇమాం,లక్ష్మణ్ ఠాగూర్,తదితరులు పాల్గొన్నారు.

## డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**కామారెడ్డి రూరల్ 14 ఏప్రిల్ ప్రజా జ్యోతి**
కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, మహానేత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ భీమయ్య లక్ష్మి రాజు హాజరై అంబేద్కర్ గారి సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అంబేద్కర్ గారి ఆశయాలను చాటిచెప్పారు.



# 125 ఫీట్ల అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ దేశానికి ఆదర్శం



**రామారెడ్డి ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ ప్రభుత్వం గతం లో నిర్మించిన 125 ఫీట్ల రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేయడం జరిగింది. ఇందుకు తెలంగాణ ప్రభుత్వం గర్వించదగ్గ విషయం, గత ప్రభుత్వం బీఆర్ పార్టీ నిర్మించిన అంబేద్కర్ విగ్రహానికి సంబంధించిన విషయం విధితమే అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహాన్ని రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలలో సైతం ఆవిష్కరించారు. అనంతరం విగ్రహ ఏర్పాటుకు సంబంధించి చాలా ఏండ్లుగా తెలంగాణ ఆకాంక్ష ఉన్నదని, దీనిపట్ల రాష్ట్రవ్యాప్తంగా అన్ని వర్గాల వారు సముచితంగా సానుకూలంగా స్పందించారని అన్నారు. ప్రజల మనోభావాలకు అనుగుణంగా విగ్రహం ఏర్పాటు చేశారు. ప్రభుత్వ అనుమతితో విగ్రహాన్ని ప్రతిష్టించామని గత ప్రభుత్వం స్పష్టం చేయడం జరిగింది. గత బిఆర్ఎస్ గవర్నమెంట్ నూతనంగా నిర్మిస్తున్న తెలంగాణ సచివాలయానికి రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్, అంబేద్కర్ పేరు పెట్టాలని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశాలు జారీచేశారు. కొత్త సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడం తెలంగాణ ప్రజలకే గర్వకారణమని ఈ సందర్భంగా కేసీఆర్ వ్యాఖ్యనించారు. పార్లమెంటు కొత్త భవనానికి కూడా అంబేద్కర్ పేరు పెట్టాలని గతంలో అన్నారు. కొత్తగా నిర్మిస్తున్న సచివాలయాని కి సంబంధించి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త సచివాలయానికి అంబేద్కర్ పేరు ఖరారు చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడం దేశానికే గర్వకారణంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఢిల్లీలో కొత్తగా నిర్మిస్తున్న పార్లమెంటు భవనానికి కూడా అంబేద్కర్ పేరు పెట్టాలని కేసీఆర్ డిమాండ్ చేశారు. దీనిపై తెలంగాణ అసెంబ్లీలో అప్పట్లో తీర్మానం చేశామని తెలిపారు అన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్...! తెలంగాణ రాష్ట్ర ప్రధాన పరిపాలనా సముదాయ భవనమైన సెక్రటేరియటు భారత సామాజిక దార్శనికుడు, మహా మేధావి దా. బీఆర్. అంబేద్కర్ పేరును నామకరణం చేయడం తెలంగాణ ప్రజలందరికీ గర్వకారణం. ఈ నిర్ణయం భారతదేశానికే ఆదర్శం. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 వల్లే తెలంగాణ రాష్ట్రం సాకారమైంది. ప్రజలందరికీ అన్ని రంగాల్లో సమాన గౌరవం దక్కాలనే అంబేద్కర్ మహాశయుని తాత్వికతను తెలంగాణ ప్రభుత్వం అందిపుచ్చుకుని ముందుకు సాగుతోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళా వర్గాలతో పాటు



అగ్రవర్ణాల్లోని పేదలకు కూడా మానవీయ పాలన అందిస్తూ అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూని అమలు చేస్తోంది. అన్ని రంగాల్లో దార్శనికతతో ముందుకుపోతూ తక్కువ కాలంలోనే దేశానికి ఆదర్శంగా నిలిచిన తెలంగాణ రాష్ట్రం అంబేద్కర్ మహాశయుని పేరును రాష్ట్ర సచివాలయానికి పెట్టడం ద్వారా మరోసారి దేశానికి ఆదర్శంగా నిలుస్తోంది' అని స్పష్టం చేశారు. భారత నూతన పార్లమెంటు భవనానికి కూడా..! డా. బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలని ఏదో ఆషామాషీగా కోరుతున్నది కాదు. దేశ గౌరవం మరింతగా ఇనుమడించబడా లంటే భారత సామాజిక తాత్వికుడు రాజ్యాంగ నిర్మాత పేరును మించిన పేరు లేదనే విషయాన్ని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు. అందుకు సంబంధించిన తీర్మానాన్ని కూడా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానించింది. తెలంగాణ ప్రభుత్వం డిమాండును పరిగణలోకి తీసుకుని గతంలో నూతనంగా నిర్మిస్తున్న భారత పార్లమెంటు భవనానికి డా. బీఆర్. అంబేద్కర్ పేరును పెట్టాలని నిర్ణయించారు. అందుకు తెలంగాణ ప్రభుత్వం స్పందించి సహకరించాలని హితువు పలికారు. ఈ తరుణంలో గతంలో మాజీ సిఎం కేసీఆర్ పాలాభిషేకాలు తెలంగాణ నూతన సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడం కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలియజేసిన వలు సంఘాల నేతలు ఇట్టి విగ్రహ ఆవిష్కరణ పై హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.అంబేద్కర్ అసలైన నివాళి ఇదేనని తెలంగాణ రాష్ట్ర ప్రజలు, రాజకీయ విశ్లేషకులు, నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# తిమ్మకపల్లి లో 135 వ అంబేద్కర్ జయంతి



**కామారెడ్డి రూరల్ 14 ఏప్రిల్ ప్రజా జ్యోతి**

తిమ్మకపల్లి గ్రామంలో డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణకామారెడ్డి మండలం తిమ్మకపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గుర్రపు లక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ గారి గొప్ప సేవలను స్మరించుకున్నారు. ఆమె మాట్లాడుతూ సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం, విద్యాభివృద్ధి కోసం అంబేద్కర్ చేసిన కృషి ఎంతో గొప్పదని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను అనుసరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, గ్రామ సెక్రటరీ, అంగన్వాడి సిబ్బంది, ఐకెపి సభ్యులు, ఏఎన్ఎం సిబ్బంది, అన్ని కులాల పెద్దలు, గ్రామ ప్రజలు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంబేద్కర్ జయంతి వేడుకలు గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించబడ్డాయి.



## అల్లాపూర్‌లో అంబేద్కర్ జయంతి



**పిట్లం, ఏప్రిల్ 14: (ప్రజాజ్యోతి)**

పిట్లం మండల కేంద్రంలోని అల్లాపూర్ గ్రామంలో భారత రాజ్యాంగ శిల్పి 135వ డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతిని అల్లాపూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గైని పోచయ్య, సర్పంచ్ గైని విజయ పోచయ్య, ఉపసర్పంచ్ కొలం నాగేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు గైని రాములు, జనరల్ సెక్రటరీ పోతురాజు రాజు, వార్డ్ సభ్యులు గైని రాములు, గైని గంగమని, నడిమింటి దాకవ్వ, పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.అలాగే మాల అంబేద్కర్ సంఘం సభ్యులు గైని నాగయ్య, గైని లింగయ్య, గైని శ్రీనివాస్, గైని అంబయ్య, గైని సాయిరాం, గైని రాములు, గైని బస్వంత్ తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయంతిని ఉత్సాహంగా నిర్వహించారు.

## క్యాసంపల్లి తండాలో. బి.ఆర్. అంబేద్కర్ జయంతి



**కామారెడ్డి రూరల్ 14 ఏప్రిల్ ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం క్యాసం పల్లి తండా భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ గారి గొప్ప సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, గ్రామ సెక్రటరీ, అంగన్వాడి సిబ్బంది, ఐకెపి సభ్యులు, ఏఎన్ఎం సిబ్బంది, అన్ని కులాల పెద్దలు, గ్రామ ప్రజలు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంబేద్కర్ జయంతి వేడుకలు గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించబడ్డాయి.

## క్యాసంపల్లిలో అంబేద్కర్ జయంతి

**కామారెడ్డి రూరల్ 14 ఏప్రిల్ ప్రజా జ్యోతి**

క్యాసంపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణక్యాసంపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత . బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అడప శ్యామ్ ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, సమాజంలో సమానత్వం నెలకొల్పడానికి ఆయన చూపిన మార్గం ఎంతో గొప్పదని పేర్కొన్నారు.ఈ వేడుకల్లో గ్రామ నాయకులు, గ్రామ అధికారులు, గ్రామ ఉద్యోగస్తులు, వివిధ శాఖల ప్రతినిధులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా అంబేద్కర్ గారి సేవలను స్మరించుకుంటూ ఆయన ఆలోచనలను ముందుకు తీసుకెళ్లాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమం గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది.



# రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ పాత్ర మరువలేనిది

## -135 వ జన్మదిన వేడుకలు బొంపల్లి లో ఘనంగా నిర్వహణ
## -అంబేద్కర్ ఆశయ సాధనే మన లక్ష్యం
## మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు



**సదాశివనగర్,ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి)**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు బొంపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గైని శ్రీకాంత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... "ప్రపంచంలో బలమైన ప్రజాస్వామ్య దేశంగా భారత్ నిలవడానికి ప్రధాన కారణం అంబేద్కర్ అందించిన రాజ్యాంగమే. సమాన అవకాశాలు, హక్కులు ప్రతి పౌరుడికి అందేలా చేసి రాజ్యాంగ రక్షణ కల్పించారు. అంబేద్కర్ ఆశయ సాధనే మన లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగాలి ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తూ బాధ్యత గల పౌరులుగా ఉండడమే ఆయనకు నిజమైన ఘన నివాళి" అని పేర్కొన్నారు.

నవభారత నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ ఉత్సవాల్లో ఉమ్మడి సదాశివనగర్ మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా సామాజిక సంఘ కర్తగా మరియు మహిళలు కార్మికుల హక్కుల కోసం పోరాడిన యోధుడు భారతదేశానికి రాజ్యాంగం ఆమోదం ద్వారా దేశ ప్రజలకు రాజకీయ పరిపాలన పరంగా అనేక హక్కులు కల్పించబడ్డాయని తెలిపారు భారత రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ పాత్ర మరువలేనిది రిజర్వు బ్యాంకు ఫైనాన్స్ కమిషన్ లాంటి వ్యవస్థలను ఏర్పాటు చేయాలన్న అంబేద్కర్ దూర దృష్టిని కొనియాడారు దేశంలోని ప్రజల్లో సమానత్వం రావాలని ఉద్దేశంతో అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారు అన్నారు. ఆడ మగ అని తేడా లేకుండా విద్యకు సమాన హక్కులు కల్పించారన్నారు. ఉద్యపరంగా రాజకీయపరంగా నేడు పిల్లలు ఉద్యోగుల పట్ల రాజకీయపరంగా అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే మహిళలు రాజకీయాల్లో రాణిస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజయ్య. పాలకవర్గం సభ్యులు మాజీ ఎంపీపీ అనసూయ రమేష్. సింగిల్ విండో చైర్మన్ గంగాధర్. అంబేద్కర్ సంఘ అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు మాజీ సర్పంచ్ ఉప సర్పంచ్ యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద కొడప్‌గల్ మండలంలో అంబేద్కర్ జయంతి

**పెద్ద కొడప్‌గల్, ఏప్రిల్ 14: (ప్రజాజ్యోతి)**

భారత రాజ్యాంగ శిల్పి డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా పెద్దకొడప్‌గల్ మండలంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం, ఆయన చిత్రపటానికి దీపారాధన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ గారి జీవిత విశేషాలు, ఆయన దేశానికి చేసిన సేవలను వివరించారు. సామాజిక న్యాయం, సమానత్వం, విద్య హక్కు కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి అపారమని కొనియాడారు.

విద్యార్థులు అంబేద్కర్ జీవితం, ఆలోచనలపై ప్రసంగాలు, కవితలు చెప్పి అందరినీ ఆకట్టుకున్నారు. యువత అంబేద్కర్ ఆశయాలను పాటిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామాల్లో శుభ్రత



కార్యక్రమాలు, అవగాహన ర్యాలీలు నిర్వహించారు. అంబేద్కర్ సందేశాలను ప్రజలకు చేరవేసేలా ప్లకార్డులు, నినాదాలతో ర్యాలీలు చేపట్టారు.

మహిళలు, యువకులు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ మాజీ శాసనసభ్యులు సౌధాగర్ గంగారం, జాపర్ షా, అఫ్రోజ్, యువజన సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. 8

# బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**కామారెడ్డి రూరల్ 14 ఏప్రిల్ ప్రజా జ్యోతి**

ఇస్రోజీవాడి గ్రామంలో భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా, ఉత్సాహభరితంగా నిర్వహించారు. గ్రామం మొత్తం పండుగ వాతావరణంలో మునిగిపోయింది.

ఈ మహోత్సవంలో గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్ ప్రధాన పాత్ర పోషించగా, వివిధ కుల సంఘాలు, అంబేద్కర్ యువజన సంఘం, గ్రామంలోని వివిధ పార్టీ నాయకులు, యువత, మహిళలు, చిన్నారులు, గ్రామ పెద్దలు, అధికారులు, ఉద్యోగస్తులు ఇలా అన్ని వర్గాల ప్రజలు ఒకే వేదికపైకి చేరి ఐక్యతను చాటారు. ప్రత్యేకంగా ఈ కార్యక్రమంలో రాజకీయ భేదాలకు పూర్తిగా తావులేకుండా గ్రామ ప్రజలందరూ ఏకమై అంబేద్కర్ ఆశయాలను స్మరించుకోవడం విశేషంగా నిలిచింది. సమానత్వం, సామాజిక న్యాయం, విద్య ప్రాముఖ్యతపై అంబేద్కర్ గారి సందేశాలను గ్రామ ప్రజలు గుర్తుచేసుకున్నారు.

కార్యక్రమం ప్రారంభంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపులో యువత డ్యాన్సులు, డప్పుల మోగింపు, జెండాలతో ఉత్సాహంగా పాల్గొని గ్రామాన్ని అలరించారు. చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలు అందరినీ ఆకట్టుకున్నాయి.

అలాగే మాల సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి గ్రామ ప్రజలందరికీ భోజన వసతులు కల్పించారు. ఈ అన్నదానం కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని ఐక్యతను మరింత బలపరిచారు.

ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, అంబేద్కర్ గారి ఆశయాలు ప్రతి ఒక్కరి జీవితంలో అమలు కావాలని, సమాజంలో సమాన హక్కులు, విద్య, న్యాయం అందరికీ చేరేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

మొత్తం మీద ఇస్రోజీవాడి గ్రామంలో నిర్వహించిన ఈ జయంతి వేడుకలు ఐక్యతకు నిదర్శనంగా, గ్రామ చరిత్రలో చిరస్థాయిగా నిలిచేలా ఘన విజయంగా ముగిశాయి.



# గర్గుల్ విద్యార్థిని కలిగోట వీణ యూ-18 భారత హాకీ జట్టుకు ఎంపిక






**కామారెడ్డి రూరల్ 14 ఏప్రిల్ ప్రజా జ్యోతి**

కామారెడ్డి జిల్లా గర్గుల్ గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కలిగోట వీణ జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి గ్రామానికి, జిల్లాకు గర్వకారణంగా నిలిచింది. ఇటీవల రాంచీ, రాజగిర్‌లలో నిర్వహించిన సబ్ జూనియర్ నేషనల్ హాకీ చాంపియన్‌షిప్‌లలో వీణ అద్భుత ప్రతిభ కనబరిచి యూ-18 భారత హాకీ జట్టుకు ఎంపికైంది.

ఈ ఎంపికతో ఆమెకు మరింత ప్రతిభను మెరుగుపరుచుకునే అవకాశం లభించింది. ఏప్రిల్ 19 నుండి భోపాల్‌లోని సాయి సెంటర్‌లో ఇండియన్ టీం ట్రైనింగ్ క్యాంప్ ప్రారంభం కానుంది. ఈ క్యాంప్‌లో ఎంపికైన క్రీడాకారిణులే జపాన్‌లో జరగనున్న సబ్ జూనియర్ (యూ-18) ఆసియా కప్‌లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించే అవకాశం ఉంది.

ఈ విషయాన్ని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి మీడియాకు వెల్లడించారు. వీన సాధనపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు, జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి రంగ వెంకటేశ్వర్ గౌడ్, హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు నీలం లింగం, సభ్యులు వెంకటి, ఆంజనేయులు, లక్ష్మణ్ తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

వీన భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి రాష్ట్రం, దేశానికి కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు.

# ఉగ్రవాయిలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంథీ



**కామారెడ్డి రూరల్ 14 ఏప్రిల్ ప్రజా జ్యోతి**

ఉగ్రవాయి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొని, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహేష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ, అంబేద్కర్ గారి ఆశయాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని, సమానత్వం మరియు సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన దారిలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో గ్రామ నాయకులు, యువజన సభ్యులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, గ్రామ అధికారులు, మహిళలు, చిన్నారులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంబేద్కర్ గారి సేవలను స్మరించుకుంటూ ఆయన ఆలోచనలను ముందుకు తీసుకెళ్లాలని గ్రామ ప్రజలు సంకల్పించారు. ఈ జయంతి వేడుకలు ఉగ్రవాయి గ్రామంలో ఘనంగా, విజయవంతంగా నిర్వహించబడినాయి.

# ఊరూ వాడ అంబేద్కర్ జయంతి వేడుకలు

**సదాశివనగర్ మండల కేంద్రంలో అంబేద్కర్ 135 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ**

**ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, నేతలు హాజరు**







**సదాశివనగర్, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి)**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం సదాశివనగర్ మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. ఒకవైపు అధికార యంత్రాంగం, మరోవైపు వివిధ పార్టీలు, ప్రజాసంఘాలు, అంబేద్కర్ సంఘల ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. ఊరు వాడ అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అనేకచోట్ల సభలు, సమావేశాలు ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

సదాశివనగర్ మండల కేంద్రంలో 135 వ జయంతి కార్యక్రమానికి సిఐ సంతోష్ కుమార్. మరియు ఎస్సై పుష్పరాజ్. వారితోపాటు కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మద్దెల భాగయ్య. మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వడ్ల రాజేందర్. మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆఫ్ సురేష్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జై భీమ్ లు జై భీమ్ లు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఎస్సి విభాగం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం మరియు ఆయన జీవిత చరిత్ర ఆడ మగాడిని తేడా లేకుండా సమానత్వం  గా కల్పించేందుకు ఎంతో కృషి చేశారన్నారు.  . ఈ కార్యక్రమంలో జెగ్గ బాలరాజు. గ్రామ అధ్యక్షులు వార్డ్ మెంబర్ రాజయ్య. నాయకులు ఆశరాజు. అంబేద్కర్ సంఘ అధ్యక్ష కార్యదర్శులు సంఘ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**ముడేగాం...**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జన్మదిన పురస్కరించుకొని  గ్రామంలో సర్పంచ్ గంగాధర్. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గంగాధర్ మాట్లాడుతూ... అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సమాజంలో సమానత్వం కోసం ఆయన పడిన తపన అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాలకవర్గం సభ్యులు అంబేద్కర్ సంఘ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అమర్ల బండ గ్రామంలో...

అమార్ల బండ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బాలరాజు. హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని రచించి అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం పాటుపడిన మహోన్నత వ్యక్తి బాబాసాహెబ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాలకవర్గం సభ్యులు అంబేద్కర్ సంఘ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**కుప్రియాల్ గ్రామంలో...**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వల్లనే పేదల జీవితాల్లో వెలుగులు నిండాయని కుప్రియాల్ గ్రామ సర్పంచ్ రాజమణి-సాయిలు అన్నారు. గ్రామంలో మంగళవారం బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అంబేద్కర్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని సూచించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే ఈరోజు ఈ గ్రామానికి సర్పంచి అయ్యే అవకాశం వచ్చిందని తెలిపారు. ప్రతి ఒక్కరు అంబేద్కర్ లాగా గొప్ప గొప్ప చదువులు చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాలకవర్గం సభ్యులు అంబేద్కర్ సంఘ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ ఉత్సవాలు ఈ గ్రామాలతో పాటు  తీర్మాన్ పల్లి, అడ్లూర్ ఎల్లారెడ్డి, పద్మాజీ వాడి, కలవ్వరల్, దగ్గి, వివిధ గ్రామాలలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.



## డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు





**బిచ్కుంద ప్రతినిధి.14 ఏప్రిల్ (ప్రజా జ్యోతి)**

మద్నూర్ మండలం తడి హిప్పర్గ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, మహానేత డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్. అశ్విని సుదర్శన్ కంకర్న్.అంబేద్కర్ గారి సేవలను స్మరించుకున్నారు. ఆయన మాట్లాడుతూ సమాజంలో సమానత్వం, విద్య, హక్కుల పరిరక్షణ కోసం అంబేద్కర్ చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. యువత ఆయన ఆలోచనలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అంబేద్కర్ గారి ఆశయాలను చాటిచెప్పారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

## ఇందల్వాయిలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన అధ్యక్షులు నర్సింలు



**ఇందల్వాయి( ప్రజా జ్యోతి న్యూస్) ఏప్రిల్. 14**

ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని అధ్యక్షులు చిన్న నర్సింలు ఆధ్వర్యంలో నిర్వహించారు. మీరు చేసిన సేవలు బాబాసాహెబ్ అడుగుజాడల్లో నడిచే వారికి ఆదర్శంగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు అనగానే అంబేద్కర్ గుర్తుకు రావాలని ఆయన ఆశలను ప్రతి ఒక్కరు ఆచరణలో పెట్టాలని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగమని గంగారాం ఉప సర్పంచ్ శ్రీనివాస్ వార్డ్ మెంబర్లు లక్ష్మి మాజీ ఎంపిటిసి సుధాకర్ పాలకవర్గ సభ్యులు లక్ష్మణ్ కె.పి గంగారం వీరయ్య నరేష్ సలహాదారులు పాల్గొన్నారు



# రాఘవపూర్ లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి  నిర్వహణ

**కామారెడ్డి రూరల్ 14 ఏప్రిల్ ప్రజా జ్యోతి**

రాఘవపూర్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత దీ. =. చూఎఎవసఖ్ఖితీ గారి 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొని, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎడ్ల వీనిల ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ, అంబేద్కర్ గారి ఆశయాలు సమాజానికి మార్గదర్శకమని, సమానత్వం మరియు సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.

ఈ వేడుకల్లో గ్రామ నాయకులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, యువజన సభ్యులు, గ్రామ అధికారులు, ఉద్యోగస్తులు, మహిళలు, చిన్నారులు మరియు గ్రామ ప్రజలు భారీగా పాల్గొన్నారు. అంబేద్కర్ గారి సేవలను స్మరించుకుంటూ ఆయన చూపిన మార్గంలో నడవాలని గ్రామ ప్రజలు ప్రతిజ్ఞ చేశారు.

ఈ సందర్భంగా గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో కార్యక్రమాలు నిర్వహించబడగా, జయంతి వేడుకలు విజయవంతంగా ముగిశాయి.



## ఏర్గట్ల మండలంలో ఘనంగా డా.బి.ఆర్.అంబెడ్కర్ 135వ జయంతి వేడుకలు

**ప్రజా జ్యోతి,ఏర్గట్ల:**

ఏర్గట్ల మండలంలోని అన్ని గ్రామాలలో విశ్వమేధావి భారతరత్న ,భారత రాజ్యాంగ నిర్మాత,మానవ హక్కుల ప్రదాత,బాబాసాహెబ్ డా.బి.ఆర్.అంబెద్కర్ 135 వ జయంతి వేడుకలు అంబెద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు చిట్యాల రాజేష్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాలలో బైక్ ర్యాలీ నిర్వహించారు. గ్రామాలలో వాక్ ఫర్ అంబెడ్కర్, వాక్ ఫర్ ఈక్వాలిటీ అనే అంశంతో ఆయా గ్రామాల్లో అన్నియువజన సంఘాల ప్రతినిధులు ,రాజకీయ పార్టీల ప్రతినిధులు,గ్రామ మహిళలు ,గ్రామ యువత ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కోటగిరి రామ గౌడ్ జండా ఊపి బైక్ ర్యాలీ ప్రారంభించారు. అనంతరం మండల అధ్యక్షుడు రాజేష్ మాట్లాడుతూ

చరిత్ర తెలియనివారు చరిత్ర సృష్టించలేరు అన్న బాబాసాహెబ్ మాటలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు నడవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని నేటి సమాజానికి తెలియచేస్తూడా.బి.ఆర్ అంబెడ్కర్ మనల్ని అజ్ఞానపు చీకటి నుండి విజ్ఞానపు దారులకు మళ్లించి అందరికి విద్యను అందించి భారత రాజ్యాంగం ద్వారా హక్కులను కల్పించి సమాజంలో స్వేచ్ఛ ,సమానత్వం, సౌభ్రాతత్వం కల్పించి వ్యక్తిగత జీవితాన్ని త్యజించి వారి ప్రాణాలను తృణపాయంగావించి అనునిత్యం ఎన్నో అవమానాలు అపహస్యలు ఎదుర్కొని కులాల వివక్షతో కూలిపోయిన దేశాన్ని ప్రక్షాళన చేసి సమసమాజ స్థాపనకు కృషిచేసిన మహనీయులు బాబాసాహెబ్ డా.బి.ఆర్ అంబెడ్కర్ అని అన్నారు.భారత దేశ స్వతంత్ర ఉద్యమకారుడుగా, ప్రముఖ న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా,అధ్యపకుడిగా,జర్నలిస్ట్ గా, సంఘ సంస్కర్తగా,రాజకీయ నేత గా పీడిత, తాడిత ప్రజలకోసం ,మహిళ ల కోసం , అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం కృషిచేసిన మహనీయుడు అంబెడ్కర్ అని ఒక



పక్క తనకు పుట్టిన పిల్లలు ఒక్కఒకరుగా పిట్టల్లా రాలి చనిపోతుంటే ,తన భార్య ఆరోగ్యం క్షిణించి చనిపోయిన తన బాధను దిగ మింగుకొని దేశంలోని కోట్లాది పిల్లలకు స్వేచ్ఛను ,హక్కులను ప్రసాదించిన గొప్ప మానవతా మూర్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అను కొనియాడారు ప్రపంచంలో అత్యున్నత చదువులు 32 డిగ్రీలు చదివారనీ ప్రపంచంలోనే అత్యున్నతమైన రాజ్యాంగం మన భారత దేశ రాజ్యాంగం, ఈ రాజ్యాంగం రాసి రాజ్యాంగ నిర్మాత గా దేశ ప్రజలకు ఓటు వేసే హక్కు,జీవించే హక్కు,చదువుకునే హక్కు,కార్మికులకు,కర్షకులకు,గర్భిణులకు సబ్బండ వర్గాలకు స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతత్వం హక్కులు కల్పించిన మహనీయులు బాబాసాహెబ్ అంబెడ్కర్ అని అన్నారు.కాబట్టి రాజ్యాంగ ఫలాలను అనుభవిస్తున్న ఉద్యోగులు విద్యావంతులు ,రాజకీయనాయకులు అందరూ కూడా

ఆ మహనీయుని యొక్క ఆలోచన విధానాన్ని విస్తృతంగా ప్రచారం చేసి ముందుకు తీసుకువెళ్లి ఆ మహనీయులు కలలు కన్న సమసమాజ స్థాపనకు కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా తెలియచేస్తూ వారూ దేశానికి సమాజానికి చేసిన సేవలను కొనియాడారు.

ఈ కార్యక్రమం లో అన్ని గ్రామాల అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు,మహిళలు, అన్నీ గ్రామాల యువత తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135.జయంతి వేడుకలు



**ప్రజా జ్యోతి. బోధన్ రూరల్ ఏప్రిల్ 14...**

నిజామాబాద్ జిల్లా మండలంలోని పెంటఖుర్ద్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసిన గ్రామ సర్పంచ్ వెంకటేష్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు మరియు రెడ్డి కుల సంఘం అధ్యక్షుడు సాయి పటేల్ ఈరోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అంబేద్కర్ యువజన సంఘ అధ్యక్షుడు మరియు యువకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. అనంతరం అక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరికి సీట్లు పంపిణీ చేశారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గొప్ప మేధావి ఆయన సామాజికవేత్త భారత రాజ్యాంగాన్ని రచించినటువంటి గొప్ప నేత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆయన పూర్తి పేరు భీమ్రావు అంబేద్కర్ ఆయన ఒక మారుమూల ప్రాంతంలో పుట్టి విద్య లభ్యసించడానికి వెళ్తే అక్కడ ఆయనను చిన్నచూపు చూడడం జరిగింది తన లక్ష్యమే ధ్యేయంగా తను చదువు అపకుండా ఇంగ్లాండు వెళ్లి ఉన్నత చదువులు చదువుకొని తిరిగి భారతదేశానికి వచ్చారు అంశాలను. రిజర్వేషన్లను ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు చెందిన వారికి ప్రతి ఒక్కరికి రిజర్వేషన్ను కల్పించినటువంటి రిజర్వేషన్లు ఇప్పటివరకు అమలు లో ఉన్నాయి అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తిప్పి రాయాలనుకున్న అది ఎవరు వల్ల సాధ్యం కావడం లేదు. ఆయన ఆయన రాష్ట్ర రాజ్యాంగం వల్లనే ఇప్పుడు ఉన్న ప్రతినిరుద్యోగులకి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుంది.

## చంద్రంపల్లిలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట

ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) ఏప్రిల్. 14

ఇందల్వాయి మండల కేంద్రంలోని చంద్రాన్ పల్లిలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 15వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని ఘనంగా ప్రతిష్టించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు భాష్యం కుమార్ చేతుల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాశంకుమార్ మాట్లాడుతూ. దళితుల అభ్యున్నతికి బాబా సాహెబ్ అంబేద్కర్ చేసిన ప్రతి ఒక్కరికి ఆదర్శమని పేర్కొన్నారు. దళిత పిల్లలు తమ కష్టాన్ని వృధా చేసుకోకుండా అంబేద్కర్ చూపిన మార్గంలో ముందుకు సాగాలని సూచించారు. గ్రామ గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలను ప్రతిష్టించడం ద్వారా ఆయన ఆలోచనలను ప్రజల్లో వ్యాప్తి చేస్తున్నందుకు మా మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అరటి రఘు గ్రామ అధ్యక్షులు కిష్టయ్య మాజీ సర్పంచ్ మురళి దత్తు శ్రీధర్ కుల సభ్యులు పాల్గొన్నారు



## అంగన్వాడి సెంటర్లకు కుక్కర్లు అందజేసిన కొత్తపల్లి రవికిరణ్ ...

**రుద్రూర్, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) :**

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని రుద్రూర్ మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో మంగళవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొత్తపల్లి రవి కిరణ్ 8 అంగన్వాడి కేంద్రాలకు కుక్కర్లను అందజేశారు. అనంతరం కొత్తపల్లి రవికిరణ్ ను అంగన్వాడీ టీచర్లు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ శ్రీలత, అంగన్వాడీ టీచర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు దౌర్ సాయిలు, శేఖర్, కన్నె ప్రవీణ్, నరేందర్, ప్రవీణ్, అంగన్వాడీ చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళి



**మెండోరా:ఏప్రిల్/ 14 ( ప్రజా జ్యోతి):**

నేడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘ వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి మూర్తి మెండోరా మండల కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం ప్రతి పౌరునికి సమాన హక్కులు కల్పించిందని, సామాజిక న్యాయం సాధనలో ఆయన చూపిన మార్గం నేటి తరానికి ఆదర్శమని తెలిపారు.

## బోధన్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి...



**ప్రజా జ్యోతి.బోధన్, ఏప్రిల్14 :**

బోధన్ పట్టణంలో డా. బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాత్రుత్వం అనే మహత్తర విలువలను రాజ్యాంగం ద్వారా అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వికాస్ మహాతో, మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి, కమీషనర్ జాదవ్ కృష్ణ, తహసీల్దార్ విఠల్, పట్టణ సీఐ వెంకటనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ 135.జయంతి సందర్భంగా 16.వార్డు కౌన్సిలర్ దివ్య సంతోష్ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు..

**ప్రజా జ్యోతి. బోధన్ రూరల్ ఏప్రిల్ 14..**

బోధన్ పట్టణంలోని 16వ వార్డులో మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వార్డ్ కౌన్సిలర్ దివ్యా సంతోష్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కాలనీలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు అమూల్యమని పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి వర్గానికి సమాన హక్కులు కల్పించిన మహానుభావుడని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు,నాయకులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

